COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 23 మార్చి, 2022.

వంటగ్యాస్‌పై రూ.50లు, పెట్రోల్, డీజిల్‌పై రెండు రూపాయలు అదనంగా పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా నిరసిస్తున్నది. తక్షణం పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతోనే మోడీ ప్రభుత్వం ప్రజలపై వరుసగా భారాలు మోపుతున్నది. ఇప్పటికే ధరలు పెరిగి కుంగిపోతున్న ప్రజలపై పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో నడ్డి విరిగిపోతుంది. ఉక్రెయిన్ యుద్ధ సంక్షోభం పేరుతో ధరల పెంపుదల న్యాయం కాదు. కేంద్ర ప్రభుత్వ పన్నుల భారమే అత్యధికంగా ఉంది. దానికితోడు రాష్ట్ర ప్రభుత్వం అదనపు పన్నులు వేస్తున్నది. అందువలన ఈ పన్నుల భారాన్ని తగ్గిస్తే ధరల పెరుగుదలను నిరోధించవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌పై నెపం మోపి ఈ విధంగా ధరలు పెంచడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.

గ్యాస్, పెట్రోల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన తెలియజేయాల్సిందిగా ప్రజానీకానికి సిపిఐ(యం) పిలుపునిస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి